ప్రజల మాట ప్రగతి బాట

# రాజేంద్రనగర్ నియోజకవర్గం

# పూల సంగీతి

తెలంగాణ ఆడబిడ్డల పూల పండుగ రానే వచ్చింది. తొమ్మిది రోజుల మహా సంబురం శనివారం ప్రారంభమైంది. ఎల్బీనగర్, మహేశ్వరం, రాజేంద్రనగర్ నియోజకవర్గాల పరిధిలో ఎంగిలిపూల బతుకమ్మ వేడుకలు కోలాహలంగా సాగాయి. పలు దేవాలయాలు, చౌరస్తాల్లో బతుకమ్మ ఆటపాటలతో మహిళలు సందడి చేశారు. రంగురంగు పూలతో బతుకమ్మలను పేర్చి గౌరమ్మ సమేతంగా బతుకమ్మలను ఒక్కచోటికి తీసుకొచ్చారు. శ్రీరామరామ ఉయ్యాలో.. జయరామరామ ఉయ్యాలో.. ఒక్కేసి పువ్వేసి చందమామ.. చిత్తూచిత్తూల బొమ్మ లాంటి పాటలకు ఆడపడచులు, యువతులు చప్పట్లు కొడుతూ లయబద్ధంగా పాదాలు కదుపుతూ బతుకమ్మ ఆటలు ఆడారు. యువతులు కోలాటం స్టెప్పులతో సందడి చేశారు. అనంతరం ఆయా ప్రాంతాల్లో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన కొలనులు, చెరువుల్లో బతుకమ్మలను నిమజ్జనం చేశారు.

*- రాజేంద్రనగర్, ఎల్బీనగర్, మహేశ్వరం జోన్‌బృందం, అక్టోబర్ 14*



మహేశ్వరంలోని శివగంగ ఆలయంలో బతుకమ్మ ఆడుతున్న మహిళలు. – మహేశ్వరం



చంద్రపురికాలనీలో బతుకమ్మ ఆడుతున్న మహిళలు. – మన్సూరాబాద్, అక్టోబర్ 14



లెక్చరర్స్‌కాలనీలో బతుకమ్మ ఆడుతున్న మహిళలు. – మన్సూరాబాద్, అక్టోబర్ 14



కొలను శివారెడ్డికాలనీలో. – మన్సూరాబాద్, అక్టోబర్ 14



కందుకూరులో బతుకమ్మ ఆడుతున్న మహిళలు. – కందుకూరు, అక్టోబర్ 14



బండ్లగూడలో..



బతుకమ్మను పేరుస్తున్న ఉప్పల స్వప్న



బతుకమ్మతో బీఆర్ఎస్ మహిళా విభాగం మన్సూరాబాద్ డివిజన్ అధ్యక్షురాలు కొసనం ధనలక్ష్మి. – మన్సూరాబాద్



హయత్‌నగర్‌లో.. – హయత్‌నగర్



కోళ్లపడకల్‌లో బతుకమ్మ ఆడేందుకు వెళ్తున్న చిన్నారులు. – మహేశ్వరం



బతుకమ్మను నిమజ్జనానికి తీసుకెళ్తున్న మహిళలు. – కందుకూరు, అక్టోబర్ 14

## విద్యుత్ సమస్య పరిష్కరించాలని ఎమ్మెల్యేకు వినతి



ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్‌కు వినతి పత్రం అందజేస్తున్న రైతులు

శంషాబాద్ రూరల్, అక్టోబర్ 14: రైతులు ఎదుర్కొంటున్న విద్యుత్ సమస్యను పరిష్కారం చేయాలని కోరుతూ శనివారం రైతులు ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్‌ను ఆయన నివాసలో కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మండలంలోని నర్కూడ గ్రామంలో వ్యవసాయానికి లోఓల్టేజీతో పాటు విద్యుత్ తీగలు, ట్రాన్స్‌ఫార్మర్లకు మరమ్మతులు చేయకపోవడంతో రైతుల బోరుమోటర్లు కాలిపోతున్నాయని.. దీంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. సమస్య పరిష్కారం కోసం విద్యుత్‌శాఖ అధికారులకు పలుమార్లు విన్నవించిన పట్టించుకోవడం లేదని తెలిపారు. స్పందించిన ఎమ్మెల్యే విద్యుత్‌శాఖ అధికారులతో ఫోన్‌లో మాట్లాడి శంషాబాద్ మండలంలో వ్యవసాయానికి విద్యుత్ సమస్యను పరిష్కరించాలని ఆదేశించిన్నట్లు వివరించారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో రైతులు రాంచందర్‌రావు, రామారావు, వెంకటేశ్, నర్సింహ, యాదయ్య, ఏ.నర్సింహ, సురేశ్, పవన్‌కుమార్, బీఆర్ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు నీరటి శేఖర్‌ముదిరాజ్, దేవాలయం డైరెక్టర్ శ్రీనివాస్, గుండాల విశ్వనాథం తదితరులు ఉన్నారు.

## రౌడీషీటర్ హత్య

బండ్లగూడ, అక్టోబర్ 14: అర్ధరాత్రి ఓ రౌడీషీటర్ హత్య జరిగి ఘటన రాజేంద్రనగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. చింతల్‌మెట్‌లో నివాసం ఉండే సర్వార్ (32) రౌడీషీటర్ స్థానికంగా పండ్ల వ్యాపారం చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. కాగా వీరు శుక్రవారం ఓ కేసులో స్టేషన్‌కు వెళ్తున్న క్రమంలో డైరీ ఫాం వద్ద నిర్మానుష్య ప్రాంతంలో గౌస్ రౌడీషీటర్.. సర్వార్‌ను కత్తితో దాడి చేసి హత్య చేశాడు. శనివారం ఉదయం సమాచారం అందుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా మార్చురీకి తరలించారు. గౌస్‌ను పోలీసులు అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడుతున్నారు.



బుక్క వేణుగోపాల్ పుట్టిన రోజు సందర్భంగా నర్కూడ గ్రామంలో అన్నదానం నిర్వహిస్తున్న బుక్క వేణుగోపాల్, సర్పంచ్ సిద్దులు, నాయకులు నానవాల కుమార్‌యాదవ్, పాశంశ్రీధర్, జూకల్ ఎంపీటీసీ బుక్క ప్రవీణ్‌కుమార్, పీఏసీఎస్ డైరెక్టర్ బుక్క కృష్ణకుమార్, తొంట ఆశోక్, భాస్కర్, నాగేశ్, కుమార్ యాదవ్. *– శంషాబాద్ రూరల్, అక్టోబర్ 14*



బతుకమ్మ, దసరా పండుగాల సందర్భంగా శంషాబాద్ పట్టణంలోని పేద మహిళలకు చీరలు పంపిణీ చేస్తున్న త్రినేత్ర ఫౌండేషన్ చైర్మన్ డమపతి పరమేశ్వరి, పౌండేషన్ సభ్యులు మహిళలు పాల్గొన్నారు.

*– శంషాబాద్ రూరల్, అక్టోబర్ 14*